క్లుప్తంగా

గౌడజన హక్కుల పోరాట సమితి అధ్యక్షుడి ఎన్నిక



నియామక పత్రం అందుకుంటున్న ఉపేందర్

చింతకాని: గౌడజన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా మత్కేపల్లికి చెందిన బండి ఉపేందర్‌గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మందా రామారావుగౌడ్ శుక్రవారం ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అమరనేని నర్సాగౌడ్, బైరు అనిల్, జిల్లా అధ్యక్షుడు రామారావుకు ఉపేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలకు రూ.50వేల విలువైన నోట్ పుస్తకాలు



నోట్ పుస్తకాలు అందజేస్తున్న ఉద్యోగులు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని పాతసెంటర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సర్వారాయ షుగర్స్ లిమిటెడ్ బాట్లింగ్ యూనిట్ యాజమాన్యం రూ.50వేలు విలువైన నోట్‌పుస్తకాలను శుక్రవారం అందజేసింది.కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కృష్ణారెడ్డి, హెచ్‌ఎం చిత్తలూరి ప్రసాద్‌తో పాటు దాసు, రామారావు, మాదిరాజు పుల్లారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సన్మానం



శ్రీహరిని సన్మానిస్తున్న ఉద్యోగులు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో సీనియర్ సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వర్తిస్తూ కొత్తగూడెం కార్పొరేట్‌కు బదిలీ అయిన శ్రీహరిని శుక్రవారం సన్మానించారు. సెక్యూరిటీ జూనియర్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణతో పాటు దేవదానం, శ్రీనివాసరావు, మల్లేష్, జోసెఫ్, కనకయ్య, రాంబాబు, నగేష్ పాల్గొన్నారు.

నిత్యావసరాల వితరణ

చింతకాని: మండలంలోని రామకృష్ణాపురానికి చెందిన కన్నా గురవయ్య కుటుంబానికి బీజేపీ యువమోర్చా మండల అధ్యక్షుడు కొండా గోపీ శుక్రవారం బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు అందజేశారు. నాయకులు బక్క సత్యమూర్తి, సత్తెనపల్లి గోపి, కొండా వెంకన్న, నల్లగట్ల గోపాలకృష్ణ, వెంకటేష్, యువరాజు, అభి, రాము, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు వైద్యపరీక్షలు



మందులు అందజేస్తున్న లయన్స్ సభ్యులు

వైరా: వైరాలోని ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థుల శుక్రవారం గ్రేటర్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తహీనతతో బాధపడుతున్న వారికి మందులు అందజేశారు. గ్రేటర్ విజన్ లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్‌రాయ్, మరికంటి శివ, జాలా మహాలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు కరెంట్ కోత

ముదిగొండ: మండల పరిధిలోని ముదిగొండ, న్యూలక్ష్మీపురం విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపడుతుండడంతో ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కరెంట్ కోత విధించబడుతుందని ఏఈ ఎం.శ్రీనివాసరావు కోరారు.

పెనుబల్లిలో...

పెనుబల్లి: పెనుబల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 9నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఉద్యోగులు తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్నందున పెనుబల్లి, వీఎం బంజర్, రామచందర్‌రావు బంజర్, యడ్ల బంజర్, రంగారావు బంజర్, సీతారామపురం, మండాలపాడులో సరఫరా ఉండదని పేర్కొన్నారు.



బురదరాఘవాపురం వద్ద ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు

ఎక్కడెక్కడ అంటే...

- ముచ్చర్ల నుంచి ఏన్కూరు వెళ్లే రహదారిలో తూతకలింగన్నపేట వద్ద కల్వర్టు కొట్టుకుపోయింది. రాత్రి వేళ వాహనదారులకు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.
- బురదరాఘవాపురం – రాజలింగాల మధ్య కల్వర్టు ప్రమాదకరంగా మారడంతో మండల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.
- మూలపోచారం – రంగాపురం మధ్య కల్వర్టు పూర్తిగా కొట్టుకుపోయింది.
- రేపల్లెవాడ – నాచారం మధ్య కల్వర్టుతో పాటు నాచారం–గంగుల నాచారం, గంగుల నాచారం – ఒంటిగుడిసె మధ కల్వర్టులు సైతం భారీ వర్షాలకు కొట్టుకుపోయాయి.

భయంభయంగా ప్రయాణం

- ప్రమాదకరంగా.. కల్వర్టులు
- ఏన్కూరు మండలంలోని పలు చోట్ల ఇంతే
- మరమ్మతులపై దృష్టి సారించని అధికారులు
- రాకపోకల సమయాన అవస్థ పడుతున్న ప్రజలు



తిమ్మారావుపేట రహదారిలో దిగబడిన వ్యాన్(ఫైల్)



తూతకలింగన్నపేట వద్ద ఇదీ పరిస్థితి..

ఏన్కూరు: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో పలు రహదారులపై నిర్మించిన కల్వర్టులు దెబ్బతిన్నాయి. కొన్నిచోట్ల గోడలు కూలిపోగా, మరికొన్ని కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారాయి. దీంతో రోడ్డుపై ప్రయాణం చేసే వాహనదారులు ఎప్పుడేం జరుగుతుందోన్న ఆందోళనతో రాకపోకలు సాగిస్తున్నారు. దీనికి తోడు తాజా వర్షాలతో రోడ్లపై సైతం గుంతలు తేలాయి. ఇంకా కొన్నిచోట్ల రక్షణ గోడలు(రెయిలింగ్) శిథిలావస్థలో దర్శనమిస్తుండగా ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. అయినా అధికారులు మరమ్మతులపై కాలయాపన చేస్తుండడం విమర్శలకు తావిస్తోంది.

వాహనదారుల ఇక్కట్లు

మండల వ్యాప్తంగా పలుచోట్ల కల్వర్టులు కొట్టుకుపోయి, రోడ్లపై గుంతలు తేలడంతో వాహనదారులు అవస్థ పడుతున్నారు. ఉదయమంతా ఏమో కానీ రాత్రయితే గుంతలు కనిపించక ప్రమాదాలు సర్వసాధారణమయ్యాయి. కనీసం అధికారులు ప్రమాదకరమైన పరిస్థితులు ఉన్నచోట మరమ్మతులు చేపట్టకపోయినా ప్రమాద సూచికలు సైతం ఏర్పాటు చేయలేదు. తిమ్మారావుపేట నుంచి ఏన్కూరు వరకు బీటీ రోడ్డు మొత్తం గుంతలమయంగా మారడంతో నిత్యం వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ఇకనైనా కల్వర్టులు, రోడ్డు మరమ్మతుల చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అధ్వానంగా కల్వర్టులు..



మండలంలో కురిసిన భారీ వర్షాలకు కల్వర్టులు దెబ్బతిన్నాయి. అలాగే, రోడ్లన్నీ గుంతలమయయ్యాయి. ఇల్లెందు నుంచి తల్లాడ రహదారిపై నిత్యం భారీ వాహనాలు వచ్చివెళ్తాయి. తూతకలింగన్నపేట, బురదరాఘవాపురం వద్ద కల్వర్టులు అధ్వానంగా ఉన్నాయి. అధికారులు మరమ్మతులు చేయించాలి.

– తాళ్లూరి వెంకటప్పయ్య, లచ్చగూడెం

మరమ్మతులు చేపట్టాలి..



మండలంలో తూతకలింగన్నపేట, బురదరాఘవాపురం గ్రామాల మధ్య ఉన్న కల్వర్టులు ప్రమాదకరంగా మారాయి. రాత్రి సమయాల్లో ఈ రహదారిపై ప్రయాణిస్తే ప్రమాదాలు జరగడం ఖాయమని చెప్పాలి. అధికారులు ఇకనైనా సూచిక బోర్డులు ఏర్పాటుచేయించి కల్వర్టులకు మరమ్మతులు చేపట్టాలి.

– భట్టు హన్మంతరెడ్డి, ఆరికాయలపాడు

విధుల్లో చేరిన వార్డు ఆఫీసర్లు



వార్డు ఆఫీసర్లను అభినందిస్తున్న చైర్మన్ జైపాల్

వైరా: వైరా మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్లుగా పది మంది శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వీఆర్ఏలను క్రమబద్ధీకరించిన ప్రభుత్వం విద్యార్హతల ఆధారంగా పలువురిని మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్లుగా నియమించింది. వైరా మున్సిపాలిటీకి కేటాయించిన పది మంది చైర్మన్ సూతకాని జైపాల్‌ను కలవగా ఆయన అభినందించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా పర్యవేక్షిస్తూ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పితాని వెంకటేశ్వర్లు, ఉద్యోగులు మూర్తి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీఓ



సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీఓ

ముదిగొండ: మండలంలోని మాధాపురం, కట్టకూరు, యడవల్లి, మేడేపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ అశోక్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. అలాగే, మన ఊరు–మనబడి పనులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఆతర్వాత మేడేపల్లిలోని డ్రై డే పనులను పర్యవేక్షించారు. కాగా, తల్లిదండ్రులు లేని 23ఏళ్ల పిల్లల వివరాలను నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పండ్లు పంపిణీ

సత్తుపల్లిటౌన్: కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి పండ్లు, పట్టణంలోని అనాథలకు ఆహారం పంపిణీ చేశారు. తెలుత ఎన్‌సీసీ రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్, బి.వరప్రసాద్ ఆధ్వర్యాన ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్‌తో పాటు నరుకుళ్ల అప్పారావు, అర్వపల్లి సందీప్‌గౌడ్, ధనుంజయ్, రాకేష్, ఫక్రుద్దీన్, భరత్, రమణ, అజయ్, జయరాజు, చిరంజీవి, దిలీప్, మహేష్, గణేష్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సైలు



ఏసీపీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎస్సైలు

సత్తుపల్లి: సత్తుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైలు పి.కుశల్‌కుమార్, డి.శ్రావణ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వారు కల్లూరు ఏసీపీ రామానుజం, సీఐ మోహన్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైలుగా విధులు నిర్వర్తిస్తున్న వీరిని సత్తుపల్లికి బదిలీ చేయగా బాధ్యతలు స్వీకరించారు.

ఎమ్మెల్యే పరామర్శ

తల్లాడ: సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శుక్రవారం మండలంలోని నారాయణపురం, బిల్లుపాడు, వెంగన్నపేటల్లో పర్యటించారు. నారాయణపురంలో రెడ్డెం లక్ష్మారెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించారు. అలాగే, పలువురి కుటుంబాలను పరామర్శించారు. నాయకులు డి.వెంకట్‌లాల్, రుద్రాక్ష బ్రహ్మం, ఇంజం కృష్ణార్జున్‌రావు, జీవీఆర్, మువ్వా మురళి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.2లక్షల ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

తల్లాడ: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి కుటుంబానికి భట్రాజు సంఘం ఆధ్వర్యాన శుక్రవారం రూ.2లక్షలు ఆర్థికసాయం అందజేశారు. తల్లాడకు చెందిన దూపాటి శివరాజు ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమయ్యాడు. దీంతో జిల్లా భట్రాజుల సంఘం దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించారు. శివరాజు వైద్యం, కుటుంబ పోషణ కోసం సేకరించిన రూ.2 లక్షలను అందజేశారు. భట్రాజు సంఘం అధ్యక్షులు జిల్లా కూరపాటి రంగరాజుతోపాటు సరికొండ రామరాజు, టీ.వీ.పుల్లంరాజు, దూపాటి భద్రరాజు, మాధవరాజు, రామకోటంరాజు, డి.పుల్లంరాజు, కొండలరాజు, వెంకటరాజు, నరేష్‌రాజు, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న డీలర్లు

ఎర్రుపాలెం: రేషన్ డీలర్ల కమీషన్ పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై డీలర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డీలర్ దారా మల్లికార్జున్‌రావు మాట్లాడగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, సర్పంచ్ మొగిలి అప్పారావుతోపాటు షేక్ మస్తాన్‌వలీ, యన్నం శ్రీనివాస్‌రెడ్డి, గుర్రాల పుల్లారెడ్డి, దేవరకొండ రవి, పల్లెకంటి సుధీర్, షేక్ ఇమాం, ఇనపనూరి రవికుమార్, మల్లెల శ్రీనివాసరావు,యర్రగుంట రాజేశ్వరరావు, నర్సింహారావు పాల్గొన్నారు.

ఒత్తిడిని జయిస్తేనే ఆరోగ్యం

సత్తుపల్లి: ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒత్తిడిని జయిస్తే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని బ్రహ్మకుమారి రాధిక తెలిపారు. సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ పానెం రామచంద్రరావు అధ్యక్షతన అంతర్జాతీయ యువజన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 'ఇంప్రూవింగ్ ఎమోషనల్ హెల్త్' అంశంపై ఆమె మాట్లాడుతూ సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటే ఒత్తిడి దరిచేరదని చెప్పారు. బీకే.రమేష్‌రెడ్డి, డి.బంగారి, శ్రీనివాస్, మధు, రాంబాబు, మాధవి, రాజ్యలక్ష్మి, పీర్ సాహెబ్, ఆంజనేయులు, వైకుంఠరావు, వెంకట్రావ్, పి.రవి పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన



ఆందోళనలో పాల్గొన్న వడ్డెర కులస్తులు

కారేపల్లి: కులాన్ని కించపర్చారని ఆరోపిస్తూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వడ్డెర కులస్తులు శుక్రవారం ఆదోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ శివరాత్రి పార్వతి అచ్చయ్య మాట్లాడుతూ మండలంలో పలువురు వడ్డెరలకు సెంటు భూమి లేకపోగా, గడ్డపార, పలుగులు, సుత్తి, సమ్మెటలు అమ్మి జీవనం సాగిస్తున్నారని తెలి పారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకుంటే వడ్డెరలతో చులకనగా ఎంపీడీఓ మాట్లాడారని ఆరోపించారు. కాగా, వీరి ఆందోళనకు కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ బాలాజీనాయక్ సంఘీభావం తెలిపి మాట్లాడగా నాయకులు శివరాత్రి అచ్చయ్య, దేరంగుల బ్రహ్మం, ఉప్పతల భద్రయ్య, తమ్మిశెట్టి యాలాద్రి, చల్లా కృష్ణ, చల్లా రామ్మూర్తి, చల్లా రమేష్, చల్లా వీరయ్య, ఉప్పతల వినోద్, ఉప్పతల శ్రీను, దేరంగుల సీతారాములు, చల్లా నగేష్, పాల్గొన్నారు. ఈ విషయమై ఎంపీడీఓ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా రూ.లక్ష సాయం పథకంలో భాగంగా వృత్తిలో కొనసాగుతున్న వారినే ఎంపిక చేశామని తెలిపారు. అయితే, ఎవరిని కూడా కించపరిచేలా మాట్లాడలేదని స్పష్టం చేశారు.

శ్రీ కోటమైసమ్మతల్లి దుకాణాల వేలం



వేలంపాట నిర్వహిస్తున్న అధికారులు

కారేపల్లి: మండలంలోని ఉసిరికాయలపల్లి శ్రీకోట మైసమ్మ తల్లి జాతరలో దుకాణాల నిర్వహణకు దేవాదాయ ధర్మాదాయ అధికారులు శుక్రవారం బహిరంగవేలం నిర్వహించారు. ఈఓ వేణుగోపాలచార్యులు, పరిశీలకులు శ్రీనివాసరావు ఆధ్వర్యాన వేలం జరిగింది. ఈ సందర్భంగా కొబ్బరికాయలు, పూజ సామాగ్రి అమ్మడానికి రూ.1.30లక్షలతో దక్కించుకోగా, గత ఏడాది కంటే ఇది రూ.25వేలు ఎక్కువ అని అధికారులు తెలిపారు. అలాగే, లడ్డు, మిఠాయి అమ్మకానికి రూ. 1.21 లక్షలతో పాటు జరగగా(గతేడాది కంటే రూ.15వేలు ఎక్కువ), కొబ్బరిచిప్పలు పోగు చేసుకునే హక్కుకు రూ.63వేలు, ఐస్‌క్రీం అమ్మకానికి రూ.29వేలతో పాడారు. మరికొన్ని అంశాల్లో వేలం వాయిదా వేశారు. ఆలయ ట్రస్టీ చైర్మన్ డాక్టర పర్సా పట్టాభిరామారావు, అర్చకులు కొత్తలంక కైలాసశర్మ, సర్పంచ్ బానోత్ భస్సీలాల్‌తో పాటు మూడ్ మోహన్, మూడ్ జ్యోతి, లలిత్‌సాయి, గణితి నారాయణ పాల్గొన్నారు.

సమావేశం వాయిదా

వైరా: వైరాలో రిజర్వాయర్‌కు వెళ్లే ప్రధాన రహదారి విస్తరణపై నిర్ణయం ఎటూ తేలడం లేదు. ఈ అంశంపై బుధవారం జరిగిన సమావేశంలో స్పష్టత రాకపోవడంతో శుక్రవారం మరోమారు సమావేశమయ్యారు. తొలుత మున్సిపల్ కార్యాలయం వద్ద సమావేశమైన అఖిలపక్షం నాయకులు ఆతర్వాత ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. అయితే, నాయకులు మొదటి నుంచి చెబుతున్నట్లుగానే ప్రజా అవసరాల నిమిత్తం 66 అడుగుల మేర రహదారి విస్తరించాల్సిందేనని స్పష్టం చేశారు. కానీ బీఆర్ఎస్ నాయకులు మాత్రం రహదారి విస్తరణకు అడ్డుతగులుతున్న ఓ ప్రజాప్రతినిధికి వత్తాసు పలకడం, సమావేశానికి ఎమ్మెల్యే రాములునాయక్ రాకపోవడంతో మరో రోజు భేటీ కావాలని నిర్ణయించారు. మున్సిపల్ చైర్మన్ సూతకానిజైపాల్, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, బీజేపీ నాయకులు కట్ల రంగారావు, మాలోత్ రాందాస్‌నాయక్, శీలం వెంకటనర్సిరెడ్డి, బొంతు రాంబాబు, యామాల గోపాలరావు, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్‌లో చోరీకి యత్నం

ముదిగొండ: మండలంలోని బాణాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో చోరీకి యత్నించారు. పాఠశాలలో బోధనకు 85ఇంచ్‌ల టీవీలు, బ్యాటరీలు, ఇన్వర్టర్లు సమకూర్చారు. దీంతో గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి గది కిటికీ ఊచలు తొలగించినా దొంగతనం సాధ్యం కాలేదని తెలుస్తోంది. ఈమేరకు ఆవరణలో ఉన్న తాగునీటి పైపులు, ఇతరత్రా సామగ్రి ఎత్తుకెళ్లారని ఎస్ఎంసీ చైర్మన్ సామ్యేల్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

గడపగడపకు కాంగ్రెస్..

తల్లాడ: మండల కేంద్రంలో శుక్రవారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకుడు కొండూరి సుధాకర్ ఆధ్వర్యాన కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రైతుల రూ.2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, యర్రి నరసింహారావు, పోట్రు శ్రీను, గోవింద్ శ్రీను, బానోత్ నరసింహారావు, మోతుకూరి శ్రీను, మాగంటి శ్రీను, కిషోర్ పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి బీమా చెక్కు



బీమా చెక్కు అందజేస్తున్న ఉద్యోగులు

కల్లూరు: కల్లూరు యూనియన్ బ్యాంక్‌లో పంట రుణం తీసుకుని బీమా చేయించుకున్న రైతు ఆకునూరి మణికంఠ ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందారు. ఈమేరకు ఆయన కుటుంబానికి హెల్త్ కేర్ బీమా సంస్థ రూ.10 లక్షల పరిహారం మంజూరు చేసింది. ఈ చెక్కును బ్యాంక్ మేనేజర్ ఆనంద్ భాస్కర్, బీమా సంస్థ మేనేజర్ సాగర్ రైతు కుటుంబానికి అందజేయగా, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో రైతు మృతి

వైరారూరల్: మండలంలోని తాటిపూడికి చెందిన రైతు భట్టా చిన్నభద్రయ్య(53) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. తాటిపూడి సర్పంచ్ భట్టా పెద్దభద్రయ్య సోదరుడైన చిన్నభద్రయ్య వ్యవసాయ పనుల నిమిత్తం శుక్రవారం తన పొలం వద్దకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పరిశీలించగా కూప్పకూలి ఉండగా, గుండెపోటుతో మృతి చెందినట్లుగా గుర్తించారు. ఆయనకు భార్యతో పాటు ఓ కుమారుడు, ఓ కుమార్తె ఉన్నారు.

రూ.25కే జాతీయ జెండా



ర్యాలీ నిర్వహిస్తున్న పోస్టల్ ఉద్యోగులు

సత్తుపల్లిటౌన్: తపాలా శాఖ ఆధ్వర్యాన ఆజాదీకీ అమృత్ మహోత్సవ్‌లో భాగంగా రూ.25కే జాతీయ జెండా విక్రయిస్తున్నట్లు సత్తుపల్లి పోస్టల్ ఇన్‌స్పెక్టర్ కె.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పట్టణంలో శుక్రవారం జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహించగా ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్‌లోనే కాకుండా పోస్టాఫీసుల్లో కూడా జాతీయ జెండాలు లభిస్తాయని తెలిపారు. పోస్ట్‌మాస్టర్ ముత్తయ్య, పోస్టల్ అసిస్టెంట్లు కృష్ణచైతన్య, సురేష్, సిబ్బంది సౌజన్య, కరుణ, మురళి, నరేందర్‌రెడ్డి, ప్రణయ్, రియాజ్ పాల్గొన్నారు.

ఓసీలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లిరూరల్: మండలంలోని కిష్టారం ఓపెన్ కాస్ట్‌లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని టీబీజీకేఎస్ నాయకులు కోరారు. ఈసందర్భంగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డీ.రజాక్ తదితరులు శుక్రవారం మేనేజర్ బి.రామకృష్ణకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. సీఓపీలు, క్రషర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న వారికి కూడా పదోన్నతులు ఇవ్వాలని, నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు విక్రమ్‌బాబు, సురేష్, శ్రీనివాస్, నాయకులు గద్దె మురళీకృష్ణ, సండ్రి శ్రీనివాస్, రమేష్‌బాబు, గణపతి శ్రీనివాస్, అశ్వక్, యాకూబ్, అవునూరి రాజేశ్వరరావు, కేడం కోటేష్, ఎం.డీ.అఫ్రోజ్, ఎస్.కే.నజీర్, బొక్క శ్రీనివాస్, రాంసాగర్, హమీద్, నాగభూషణం పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

మధిర: పశువుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటిప్పుడు పరిశీలిస్తూ సరైన సమయంలో వైద్యం చేయిస్తే పాల దిగుబడి పెరుగుతుందని ప్రజాప్రతినిధులు సూచించారు. మండలంలోని మహదేవపురం, మాటూరుపేటల్లో శుక్రవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యాన వైద్యశిబిరాలు నిర్వహించగా సర్పంచ్‌లు నకరికంటి బంగారమ్మ, రావూరి వెంకట శివనాగకుమారి ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల రైతులు పాడి పరిశ్రమపై దృష్టి సారిస్తే అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. అనంతరం పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేసి సిబ్బంది.. నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రఫీ అహ్మద్, లక్ష్మణరావు, కొండలరావు, రమేష్, భాస్కర్, వెంకటేశ్వర్లు, సాయి చంద్రిక, జాన్‌బీ, కరీమున్, గోపాలమిత్రలు వలరాజు, సురేష్, వేల్పుల వెంకటేశ్వర్లు, అప్పారావు పాల్గొన్నారు.

పాడి పశువులతో అదనపు ఆదాయం

కల్లూరు రూరల్: పాడి పశువుల ద్వారా అదనపు ఆదాయం సమకూరుతుందని కల్లూరు పశు సంవర్థక శాఖ వైద్యురాలు మమత తెలిపారు. మండలంలోని లక్ష్మీపురం(రాళ్లబంజర), యజ్ఞనారాయణపురం గ్రామాల్లో నిర్వహించిన వైద్యశిబిరాల్లో పశువులకు టీకాలు వేశాక ఆమె మాట్లాడారు.

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

చింతకాని: మండలంలోని చిన్న మండవ మున్నేరు నుంచి అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను శుక్రవారం చింతకాని ఎస్సై ఎ.రాజేందర్ స్వాధీనం చేసుకున్నారు. మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాగా, అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

ఫైలేరియా నివారణ మాత్రలు పంపిణీ



మధిర: విద్యార్థినికి మాత్ర వేస్తున్న సిబ్బంది



సత్తుపల్లిటౌన్: విద్యార్థికి మాత్ర వేయిస్తున్న సిబ్బంది

మధిర: ఫైలేరియా(బోదకాలు) నివారణ మందులను మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పంపిణీ చేశారు. మధిర బస్తీ దవాఖాన వైద్యురాలు హేమలత ఆధ్వర్యాన పిల్లలు, పెద్దలకు మాత్రలు అందజేసి వ్యాధి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. లడక బజార్, దెందుకూరు, ఖమ్మంపాడు, మహాదేవపురం, మడుపల్లి ప్రాంతాల్లోకూడామాత్రలు పంపిణీ చేశారు.

ఎర్రుపాలెం: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం బోదకాలు(ఫైలేరియా) నివారణ మాత్రలను బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యాన సిబ్బంది పంపిణీ చేశారు. తక్కెళ్లపాడులోని యూపీఎస్‌లో వైద్యులు వీరబాబు, సమీర ఏఎన్ఎం సుగుణ, హెచ్ఎం అజయ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని పలు పాఠశాలల్లో ఫైలేరియా నివారణ మందులను శుక్రవారం వైద్య సిబ్బంది పంపిణీ చేశారు. గంగారం పీహెచ్‌సీ వైద్యులు ఆర్.అవినాష్, రూపేష్ పాల్గొన్నారు.